తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

పేజీలు : 08 | ఆదివారం 08 డిసెంబర్ 2024

Follow :




## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



### ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట మండలం జాజాపూర్ లో సీఎం కప్ తెలంగాణ గ్రామస్థాయి క్రీడా పోటీలు ప్రారంబించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో గ్రామస్థాయి క్రీడా పోటీలు ఎమ్మెల్యే చిట్టెం ఫర్నికా రెడ్డి ప్రారంభించినారు ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని జిల్లాకు మరియు మంచి పేరు తేవాలని విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నచో మంచి భవిష్యత్తు ఉంటుందని మీకు ఆటలు ఎంత ఇష్టమో నాకు ఆటలంటే చాలా ఇష్టం తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ ఈ పోటీలు మండల స్థాయి జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి లో పాల్గొని నారాయణపేట జిల్లాకు మంచి తేవాలని తెలియజేశారు. ఈ పోటీల్లో కబడ్డీ కొక్కో వాలీబాల్ అథ్లెటిక్ విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి డిస్టిక్ పంచాయతీ ఆఫీసర్ కృష్ణ మండల విద్యాధికారి శ్రీ బాలాజీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సత్య నారా యణ ,మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి ,డి వై ఎస్ ఓ వెంకటేష్ పంచాయ త్ సెక్రెటరీ సుమలత ,ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జి నర్సింలు , జిల్లా మాజీ యూత్ ప్రెసి డెంట్ శ్రీ కోట్ల రవీందర్ రెడ్డి జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు కాంత కుమార్ ,కేశవరెడ్డి ,కే రవికుమార్ ,నవీన్ గౌడ్ నరసింహులు,మాజీ ఉపసర్పంచ్ నీలి రాములు,మాజీ ఎంపిటిసి శేఖర్ ,ఏ వెంకటప్ప, ఆలుగడ్డ రవికుమార్ ,పాఠశాల ఉపాధ్యాయులు మంగళ భాను ప్రకాష్ ,లక్ష్మణ్ ప్రతాప్ నర్సింలు, శశిరేఖ,నిర్మల శిరీష దేవి,రఘురాం రెడ్డి గ్రామ ప్రజకు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిని దేశం నుండి పారదోలుదాం

- 100 రోజుల కార్యక్రమం ప్రారంభం
- అంబులెన్స్‌తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్‌ను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 07 (జనంసాక్షి) :** 2025 మార్చి, 24 నాటికి క్షయ వ్యాధిని దేశం నుండి పారద్రోలడనికి భారత ఆరోగ్య శాఖ చేపట్టిన 100 రోజుల కార్యక్రమం శనివారం ఐ .డి ఒ.సి. సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ స్థానిక శాసన సభ్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. అంబులెన్స్ తో పాటు మొబైల్ ఎక్సరే మిషన్, తెమడ పరీక్షలు చేసే మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ దేశంలోని 700 పైచిలుకు జిల్లాలు ఉండగా అందులో కేంద్ర ఆరోగ్య శాఖ 200 జిల్లాలను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాలుగా గుర్తించిందని, అందులో వనపర్తి జిల్లాలో పరీక్షలు లక్ష్యం మేరకు చేయనందువల్ల భారత వైద్య ఆరోగ్య శాఖ వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి సమస్యాత్మక జిల్లాగా గుర్తించిందన్నారు. నిక్షయ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి, 24 నాటికి దేశంలో క్షయవ్యాధి ఆనవాళ్లు లేకుండా పారద్రోలడనికి



వంద రోజుల కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని, ఈ కార్యక్రమం డిసెంబర్ 7 నుండి ప్రారంభం అయినట్లు తెలియజేశారు. ఆశా వర్కర్లు , ఏ.ఎన్.యం లు మనసు పెట్టీ పనిచేస్తే జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చవచ్చు అన్నారు. ఈ వైద్య పరీక్షల కొరకు జిల్లాలో ఒక మొబైల్ ఎక్సరే మిషన్ కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే మరో కొత్త ఎక్సరే మిషన్ రాబోతున్నట్లు తెలిపారు. శాసన సభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో జిల్లా వైద్య సిబ్బంది చాలా బాగా పనిచేశారని, అదే స్పూర్తి తో మనుసు పెట్టీ జిల్లాలో క్షయ వ్యాధి పూర్తిగా లేకుండా చేయాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వెంటనే వైద్యం ప్రారంభించాలని వారు త్వరగా బాగు కావడానికి పౌష్టికాహారం అవసరం ఉంటుందని అందుకు ప్రతి నెల కేంద్ర ప్రభుత్వం ద్వారా 1000 రూపాయలు ఇస్తుందని, తనవంతుగా ఒక్కొక్కరికి నెలకు 3 కి బియ్యం, 30 గుడ్లు, ఒక కిలో మంచి నూనె, ఒక కిలో పప్పు (6)నెలల పాటు అందిస్తానని హామి ఇచ్చారు. జిల్లా కు మెడికల్ స్టోర్ సైతం వచ్చిందని, రూ. 20 లక్షల వ్యయంతో మరో మొబైల్ ఎక్సరే మిషన్ రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా ఎ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్ , క్షయ వ్యాధి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు, మెడికల్ ఆఫీసర్లు, కౌన్సిలర్ నక్క రాములు, సూపర్వైజర్లు, ఏ. ఎన్.యం లు ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలకు బీజేపీ కృషి

**ప్రధానిని ఒప్పించి నవోదయలను ప్రకటించాం**

**మెట్రో రైలు సాధించి మాట నిలబెట్టుకున్నాం**

**బీజేపీ విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో ఉంది**

**మంత్రిగా ఉండి ఈప్రాంతాన్ని ఏం అభివృద్ధి చేశారు**

**బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



**సంగారెడ్డిప్రతినిధి, డిసెంబర్ 7(జనంసాక్షి) :** రాష్ట్రంలో వైద్యా ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా దామోదర రాజనర్సింహ్మా ఈ జిల్లాలో ఏం ఒరగబెట్టారని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి దుయ్యాబట్టారు. శనివారం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ఎంపీ గా రఘునందన్ రావు గెలవగానే ఇచ్చిన హమ్మిల్లో ఒక్కొక్కటిగా నెరవేర్చుతు ముందుకు సాగుతున్నారన్నారు. మొన్నటికి మొన్న ఇచ్చిన మాట ప్రకారం పఠాన్ చేరు వరకు మెట్రో రైల్ సాధించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదిని ఒప్పించి సంగారెడ్డి జిల్లా కు నవోదయ పాఠశాల ఇప్పుడు ప్రకటించడం కూడా ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ ఈ ప్రాంత విద్యర్థుల పట్ల వున్న చిత్త శుద్ధికి నిదర్శనమన్నారు. అలాగే రాబోవు రోజుల్లో జహీరాబాద్ లో కూడా ఏకలవ్య పాఠశాల తీసుకురావడం కోసం బీజేపీ పార్టీ కృషి చేస్తోందని తెలిపారు. మెదక్ పార్లమెంటు పరిధిలో సంగారెడ్డి, పఠాన్ చేరు ప్రాంతాలు మాత్రమే వున్నప్పటికీ గెలిచిన సంవత్సర కాలం లోపే ఈ రెండు నియోజకవర్గాలకు ఇచ్చిన హామీ నెరవేర్చడం సంతోషకరమన్నారు.

ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం, సంవత్సర పాలన సంబరాలు చేస్తున్నారు అందులో భాగంగా దామోదర రాజనర్సింహ విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తం అనడం నిజంగా హాస్యాస్పదంగా ఉందన్నారు. గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా వున్నా దామోదర గారు ఈ ప్రాంతాన్ని ఏం అభివృద్ధి చేశారు అని అన్నారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో వైద్యా ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా దామోదరఈ జిల్లాలో ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. గత సంవత్సర కాలంలో రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రిని నియమించకపోవడం వారికి ఈ రాష్ట్రంలో విద్య పట్ల వున్న చిత్త శుద్ధికి నిదర్శనం అని అన్నారు. అలా దామోదర రాజనర్సింహ మీటింగ్ సందర్భంగా కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టు ని బయటకు నెట్టివేయడం బీజేపీ సంగారెడ్డి జిల్లా శాఖ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు బీజేపీ సహించదని నిజాలను నిర్భయంగా చెప్పేందుకు జర్నలిస్టు లు కృషి చేస్తారని అలాంటిది వారిపై సాక్ష్యాత్తు మంత్రి పర్యటనలో దాడి జరగడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మందుల నాగరాజ్, పట్టణ అధ్యక్షులు ద్వారక రావి, జిల్లా యువ మోర్చ అధ్యక్షులు ప్రవీణ్ , మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మినా గౌడ్ పాల్గొన్నారు.



## ఆస్థి కన్నా..ప్రాణం ముఖ్యం

**పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ**

**పాపన్నపేట,డిసెంబర్ 07(జనంసాక్షి):** ఆస్థి కన్నా ప్రాణం ముఖ్యమని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. భక్తులు ఏడుపాయల వనదుర్గా ప్రాజెక్ట్,మంజీర నీరు ప్రవహించే ప్రాంతాలలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. శనివారం ఏడుపాయల (నాగ్సాన్ పల్లి) వనదుర్గమ్మ ఆలయ సమీపన పోలీస్ ఔట్ పోస్టును ఎస్పీ పున:ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. నీటి ప్రమాదాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టగా అప్పటి నుంచి ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు. కాగా ఒక ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్,ఇద్దరు మహిళా కానిస్టేబులతో పాటు పోలీసు సిబ్బంది వనదుర్గా క్షేత్రంలో అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షిస్తారని అన్నారు. ఆపద సమయంలో ప్రత్యేక పరిస్థితులలో దగ్గరలో ఉన్నా కొల్చారం ఠాణా సిబ్బంది సైతం ఇక్కడ అందుబాటులో ఉంటారని తెలిపారు. మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అనునిత్యం నీటి వద్ద బోటింగ్,గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ఆలయ పరిసర ప్రాంతాలలో విద్యుత్ దీపాలు,సీసీ కెమెరాలు సక్రమంగా ఉండేటట్టు చూడాల్సిన బాధ్యత ఆలయ ఈఓ పై ఉందన్నారు. ఇందులో భాగంగా మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్,రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి,పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఏఎస్ఐ సంగన్న,కొల్చారం ఎస్ఐ గౌస్,ఏడుపాయల ఆలయ ఈవో చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## బైరంకొండ బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎంపీ.అరుణ, ఎమ్మెల్యే పర్ణిక



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా బైరంకొండలో శనివారం ఎంపీ డీకె అరుణ,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి పర్యతించారు.గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, బిడ్రాయి మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దారిపొడవునా ఎంపీ,ఎమ్మెల్యేకు గ్రామస్తులు సాదర స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,ఉపాధ్యక్షుడు సత్యయాదవ్ ,సత్య రఘుపాల్,మండల బిజెపి అధ్యక్షుడు సాయి బన్న,మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని అయ్యప్ప స్వాముల ఎమ్మార్వోకు వినతి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** స్థానిక సత్యనారాయణ స్వామి మందిరం పక్కన వెలసిన అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు సరిగా లేదని మరమత్తు పనులు వెంటనే చేపట్టాలని అయ్యప్ప స్వాములు శనివారం స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య ఆధ్వర్యంలో స్వాములు స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.అయ్యప్ప స్వామి ఆలయం వెలసిన నాటినుండి నేటి వరకు రోడ్డు సరిగా లేదని రాత్రివేళలో స్వాములు ఆలయానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి రోడ్డు పనులను చేయాలని వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాక వల్లంపల్లి గ్రామానికి వెళ్లేందుకు కూడా గ్రామ ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే రోడ్డు పనులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందుకు స్పందించిన తాసిల్దార్ రోడ్లు పరిశీలించి మన మత్తు పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**మల్దకల్ డిసెంబర్ 7(జనంసాక్షి)** మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో శనివారము మండలములో పని చేయుచున్న ప్రధానోపాధ్యాయులు , మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీ,పీఈటీలు సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి తహసీల్దార్ జూబిర్ మైనుద్దీన్,ఎంపిడిఓ ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనములో ఖచ్చితముగా మెనూ పాటించాలని, శుభ్రతను పాటించాలని వివరించారు.మండల విద్యాధికారి సురేష్ మాట్లాడుతూ మధ్యాహ్న బోజన విషయములో ప్రధానోపాధ్యాయులు వంట ఏజెన్సీ వారు తప్పని సరిగా జాగ్రత్తలు పాటిస్తూ నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సిఎం కప్ ను గ్రామ స్థాయిలో 7,8 తేదీలలో మండల స్థాయిలో 10,11,12 తేదీలలో కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్ పోటీలు నిర్వహించాలని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు ఖచ్చితముగా పాఠశాల వేళలు పాటించాలని,సరిగా పాఠశాలకు హాజరు కాని, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశములో సూపరిడెంట్ పెద్ద నరసన్న, ప్రధానోపాధ్యాయులు,వంట ఏజెన్సీ,పీఈటీలు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్న ప్రభుత్వం

### మార్కెట్ చైర్మన్ పల్లెపోగు ప్రశాంత్



**వనపర్తి,డిసెంబర్07 (జనంసాక్షి)** : గత ప్రభుత్వ హయాంలో పది ఏళ్లుగా విద్య వ్యవస్థలో ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్ట కుండా పాఠశాలలను భ్రస్టు పట్టించారని మదనాపురం వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ పల్లెపోగు ప్రశాంత్ అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నదని అన్నారు.మదనాపురం ఎమ్మార్సీ భవనానికి ప్రముఖ దాత షఫీ వితరణగా కొనిచ్చిన కంప్యూటర్ ప్రింటర్ ను మార్కెట్ కమిటీ చైర్మెన్ చేతుల మీదుగా ఎంఈఓ షేక్ ఫరూక్ హుసేన్ కు అందజేశారు. మండల వనరుల కేంద్రంలో జరిగిన ప్రధాన ఉపాధ్యాయుల సమావేశములో పాల్గొన్న సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దాదాపు 21000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 11000 మందికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం అత్యంత పారదర్శకంగా చేశారని, ప్రతి మండలానికి ఒక మండల విధ్యాధి కారి పోస్టులను భర్తీ చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ పాఠశాలల మండల వనరుల కేంద్రాల అభివృద్ధికి సహకారం అందించాలని ముహమ్మద్ షఫీనీ అభినందించారు. ఈ సమావేశములో ఎంఆర్ వో అబ్రహం లింకన్, ఎండీఓ ప్రసన్న కుమారి, జీహెచ్ ఏంలు , మద్దిలేటి, లక్ష్మి నారాయణ గుప్త ,కాంగ్రెస్స్ నాయకులు జగదీష్, వడ్డే కృష్ణ, హన్మన్ రావు మహాదేవుని గౌడ్, రావూఫ్ ,సత్య షీలా రెడ్డి రామకృష్ణ, శేకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం 108 అంబులెన్స్

### మాసాయిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి



**వెల్దుర్తి డిసెంబర్ 7 జనం సాక్షి :** రోగులు ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు 108 అంబులెన్స్ మాసాయి పేట మండలానికి రావడం నిరుపేదలకు వరం లాంటిదని మాసాయిపేట మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి శనివారం అన్నారు. మాసాయిపేట మండలానికి 108 అంబులెన్స్ మంజూరుకు కృషిచేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రోగులు క్షతగాత్రులకు బాధితులకు వేగంగా మెరుగైన వైద్యం అందించేందుకు ఈ అంబులెన్స్ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**కృష్ణ, డిసెంబర్ 07 (జనం సాక్షి):** కృష్ణ మండల హిందుపూర్ గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా పాఠశాలను శనివారం ఎం ఈ ఓ నిజామొద్దిన్ జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం సందర్శించి వంటగది శుభ్రత భోజనాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఎంఈఓ నిజముద్దీన్ కేజీబీవి ఏవో శాలిని, ఉపాధ్యాయులు ఉన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**సదాశివపేట డిసెంబర్ 7(జనం సాక్షి) :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పంపిణీ చేశారు. శనివారం నాడు సదాశివపేట పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పట్టణ మరియు మండలానికి చెందిన మీరు 25 మంది లబ్ధిదారులకు ఏడు లక్షల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో వందలాది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిది ద్వారా చెక్కులను అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, మాజీ సర్పంచ్ లు లక్ష్మారెడ్డి, రాములు, మున్సిపల్ కౌన్సిలర్ లు ఇంద్ర మోహన్ గౌడ్, మాజి ఎంపిటిసి అల్లం లలిత, మాధవరెడ్డి,అహ్మద్,మాజి కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, నాయకులు శివరాజ్ పాటిల్,సత్యం, మోబిన్, జున్ను, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు కోడూరి అంజయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

### కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సదాశివపేట (జనం సాక్షి) :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు అన్నారు. శనివారం సదాశివపేట పట్టణంలోని పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ సదాశివపేటలో భాగంగా పట్టణంలోని 12వ వార్డులోని వార్డ్ ప్రజలకు తడి పొడి చెత్త బుట్టిలను పంపిణీ చేశారు.పులిమామిడి రాజు మాట్లాడుతూ మన సదాశివపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ సదాశివపేటగా మారుద్దామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది శివ, నరేష్, పిఎంఆర్ డెవలపర్ సభ్యులు సోమశేఖర్, మాణిక్యం, సంగమేశ్వర్, తాలేల్మ రాము, సురేష్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఆటో డ్రైవర్ల ధర్నా



**వెల్దుర్తి డిసెంబర్ 7 జనం సాక్షి :** ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ను వెంటనే రద్దు చేయాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రమైన వెల్దుర్తి లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మెదక్ వెళ్లే బస్సు ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయడం వల్ల మా కుటుంబ పోషణ తీవ్ర ఇబ్బందిగా ఉన్నదని వెంటనే ఈ పథకాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో నెలకు పదిహేను వేల రూపాయల మృతిని అందించాలని వెల్దుర్తి మండల ఆటో యూనియన్ డ్రైవర్లు డిమాండ్ చేశారు

## సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



**చిలప్‌చేడ్ (జనంసాక్షి) :** నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిది ఒక వరం అని ఇందులో భాగంగా అజ్జమర్రి గ్రామనికి సంబంధించిన బేగరి ఎల్చమ్మ భర్త అర్జునయ్య కు రూ.23,500.దూదేకుల ఫకృద్దీన్ తండ్రి యందుల్లా కు రూ. 25,500.రూపాయల సంబంధించిన సీఎం సహాయనిధి చెక్కులను మన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సూచనల మేరకు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఇరువురికి కలిపి 49,000 వేల రూపాయల చెక్కులను తాజా మాజీ ఎంపీటీసీ మన్నె మల్లయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి లు అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్ రాజ్, పోచయ్య,రాజు, అనిల్,రాంచందర్,గలేష్,యాదయ్య పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 07 (జనంసాక్షి) :** మహిళా సంఘాల సభ్యులు సమిష్టిగా చర్చించుకొని ప్రభుత్వం మహిళా సాధికారతకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి తో కలిసి నాచహల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు.గ్రామంలో మహిళా సమాఖ్య భవనం కొత్త నిర్మించి వదిలేసి సంవత్సరాలు గడిచిపోయిన స్థానిక శాసన సభ్యులు రూ. 5 లక్షలు మంజూరు చేసి పూర్తి చేయడంతో శనివారం ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘం భవనాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అందరూ చర్చించుకొని వ్యాపారం చేసే విధంగా ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని చెప్పారు. క్లస్టర్ కోడినేటర్లు ప్రభుత్వ పథకాల పై మహిళలకు అవగాహన కల్పించి మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని, ఇప్పటికే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా 22 వేల కోట్లతో 2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేయడం జరిగిందని, సన్న రకం వరి ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలకు 2500 రూపాయలు, కొత్త రేషన్ కార్డులు మంజూరు వంటివి అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా తాను అన్నానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, మాజీ ఎంపిపి కిచ్చారెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటయ్య, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ద్యాప నిఖిల్ రెడ్డి ఆర్థిక సహాయం



**ఉర్కొండ డిసెంబర్ 07 (జనంసాక్షి) :** మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన బండికంటి అంతమ్మ,ఊర్కొండపేట గ్రామానికి చెందిన సాటు చిన్న భీమయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మధురెడ్డి, అఖిల్, సందీప్, గణేష్, విక్కీ, హరీష్,మండల అధ్యక్షుడు కైసర్, అమ్ము, ఇంతియాజ్, కప్పేర శంకర్, కోట్ర వెంకటయ్య, కప్పేర నరసింహ, కప్పేర జంగయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**కృష్ణ, డిసెంబర్ 07 (జనం సాక్షి) :** కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన షేక్ సర్ఫరాజ్ ను శనివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శాలువాతో సత్కరించి స్వీట్, తినిపించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ మండల అధ్యక్షులు రాజప్ప గౌడ , యువజన కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్ , కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## ఎంపీడీవో రహ్మోతుద్దీన్

**మాగనూర్ డిసెంబర్ 07(జనం సాక్షి) :** విద్యార్థులు క్రీడల్లో రాణించి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎంపీడీవో రహ్మోతుద్దీన్ అన్నారు.శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సీఎం కప్ పోటీలను ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థులు మానసికంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండడానికి తోడ్పడతాయని అలాగే ఉద్యోగాలలో రెండు శాతం క్రీడాకోట ఉంటుందని అలాంటి అవకాశాలను క్రీడాకారులువవినియోగించుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిమ్మప్ప, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు రాఘవేంద్ర చారి,పిడి రాకేష్ శర్మ, ఉపాధ్యాయులు బా ల్ రామ్, గ్రామ క్రీడాకారులు గ్రామస్తులుపాల్గొన్నారు.



# మార్క వరలక్ష్మమ్మకు నివాళి

**శ్రీరంగాపూర్ (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్ నానమ్మ మార్క వరలక్ష్మిమ్మ 102 సంవత్సరాల వృద్ధురాలు అనారోగ్యంతో శనివారం రోజున తుది శ్వాస వదిలారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి రాములు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కుమ్మరి గోవిందు మండల ఉపాధ్యక్షుడు పి అశోక్ కుమార్ రెడ్డి మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి యాదవ్ మద్దిలేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన మల్గి మల్లన్న జాతర

**న్యాల్ కల్, డిసెంబర్ 7, (జనం సాక్షి) :** తెలంగాణ – కర్ణాటక సరిహద్దు, మండలంలోని మల్గి గ్రామంలో "శ్రీ మల్లన్న బోనాల జాతర ఉత్సవాలు" శనివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవ అధ్యక్షుడు జడ్గొండ మారుతి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకుడు సంగమేశ్వర్, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి తొలిరోజు ఉత్సవాలను ప్రారంభించారు. ఈనెల 7, శనివారం ప్రారంభమైన మల్లన్న జాతర ఈ నెల 9 వరకు తొమ్మిది రోజుల పాటు జరగనుంది. స్థానిక భక్తులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు.

## కావలి గోవింద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెగా రెడ్డికి వినతి



**పెబ్బేరు డిసెంబర్ 7 (జనం సాక్షి) :** పూర్తిస్థాయిలో యాసంగి పంటకు సాగునీరు, అందించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు న్యాయవాది కావలి గోవింద్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే తూడి మేగారెడ్డిని కలిసి విన్నవించారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి యాసంగి పంట పూర్తయ్యే వరకు సాగునిరు ఇస్తామని హామీ ఇచ్చారు ..ప్రభుత్వం ఇస్తున్న వరి సాగు సన్నాళ్లకు 500 బోనాస్ రైతుల అకౌంట్లో జమ అయిన సందర్భంగా గ్రామానికి చెందిన కావలి గోవింద్ ఆధ్వర్యంలో రైతులను ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల గోవింద్.. ఎరుకలి శాంతాయ్య. వెంకట శైలం. పగుడాల మహానంది. బలరాం. గొల్ల బాలస్వామి.గొల్ల రమేష్. వెంకటేష్ రెడ్డి. బడుదాలి అడివన్న.. జక్కుల రవి.. జక్కుల గోపాల్..రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేద్దాం

## విలేకరుల సమావేశంలో మాట్లాడిన చైర్మన్, వైస్ చైర్మన్



**మానవపాడు,డిసెంబర్ 07 (జనం సాక్షి) :** వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి కి అందరు సమన్వయంతో కృషి చేయాలని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పరి దొడ్డెప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ అన్నారు.శనివారం ఉండవల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డులో కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సీసీఐ పత్తి కొనుగోలు, ఇతర పలు అంశాల గురించి అధికారులు, డైరెక్టర్లతో కలిసి వారు చర్చించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... మార్కెట్ యార్డులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం విడనాడాలని .. పత్తి కొనుగోలు చేసేందుకు సీసీఐ కేంద్రానికి వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అనంతరం సెక్రెటరీ ఎల్లస్వామి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు వెయ్యి మంది రైతుల దగ్గర పత్తిని కొనుగోలు చేశామని దాదాపు రూ.23,కోట్ల 65 లక్షల 83 వేల రూపాయలను రైతులకు చెల్లించామని ఇంకా 73 మంది రైతులకు డబ్బులు చెల్లించాల్సివుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చిన్ని కృష్ణయ్య నాయుడు,రుక్మానంద రెడ్డి, నాగరాజు, మస్తాన్,శ్రీకాంత్,హామీద్,సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**శ్రీరంగాపూర్ (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి ఆదేశం మేరకు శ్రీరంగాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సిఎంఆర్ చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేశారు. లబ్ధిదారుడు చిన్న వెంకటస్వామి 24000 డి హుస్సేన్ 55000 సీఎంఆర్ చెక్కులు లబ్ధిదారులు మాట్లాడుతూ.. సీఎంఆర్ చెక్కుల ద్వారా చాలామందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు మద్దిలేటి, పసుల రాజవర్ధన్ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు



**చిలప్‌చేడ్ (జనంసాక్షి) :** మండలంలోని నవ భారతి మోడల్ స్కూల్ లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఫైజాబాద్ బండ పోతుగల్ జగ్గంపేట్ సిరిపురం గంగారం సోమక్కపేట్ తదితర గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.దీనిలో భాగంగా 8,9 తరగతులు, ఆరు ఏడు తరగతులకు రెండు విభాగాలలో పోటీలు నిర్వహించగా 8 9 వ తరగతి విభాగంలో ఎం.జస్వంత్,ప్రథమ స్థానంలో టీ.పవన్,ద్వితీయ స్థానం ఎమ్.రిషిక,తృతీయ స్థానం డి.సుధాకర్ చతుర్థ స్థానం ఆర్.ప్రణీత పంచమస్థానాలు గెలుపొందగా 6 7 విభాగంలో ఎం.సహస్ర ప్రథమ స్థానం ఎస్.ఈషా ద్వితీయ స్థానం ఎస్.నేహా తృతీయ స్థానం ఈ.భవ్య చతుర్థ స్థానం సిహెచ్.విద్యశ్రీ పంచమ స్థానాన్ని పొందినట్లు కార్యక్రమ నిర్వాహకులు కె.లక్ష్మి నారాయణ శర్మ టీటీడీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పేర్కొన్నారు. ప్రథమ బహుమతి వేయ్యి రూపాయలు ద్వితీయ బహుమతికి 750 రూపాయలు తృతీయ బహుమతికి 500 రూపాయల నగదు మరియు ప్రశంసా పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఉపన్యాసకులు రాంరెడ్డి నవ భారతి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యాయులు మహేష్ నిరంజన్ సమ్రీన్ దేవి గంగవేని భవాని షరీఫా భువనేశ్వరి శిరీష నాగరాణి భవాని సరోజ పెద్దలు బాల్ రెడ్డి సంతోష్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు

## కిష్టాపూర్ గ్రామ బిజెపి నూతల కమిటీ ఏర్పాటు



**మెదక్ జిల్లా బ్యూరో/ కొల్చారం, డిసెంబర్ 7 (జనం సాక్షి):** జిల్లాలోని కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో బిజెపి నూతన కమిటీ నియామకం శనివారం మండల పార్టీ అధ్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. కిష్టాపూర్ గ్రామ ఒకటవ బూత్ అధ్యక్షులుగా సాధుల దుర్గాప్రసాద్, సెక్రటరీ గా మల్కే శ్రీశైలం, లాబర్తి ప్రముఖ్ గా పెద్ది రమేష్,వాట్సప్ ప్రముఖ్ గా అక్కెం ప్రవీణ్ యాదవ్ గారిని, కిష్టాపూర్ గ్రామ రెండవ బూత్ కమిటీ అధ్యక్షులు గా ఎంబరి శేఖర్ యాదవ్,సెక్రటరీగా వడ్ల సంతోష్,లబర్తి ప్రముఖ్ గా నాగులగారి దుర్గగౌడ్,వాట్సప్ ప్రముఖ గా సదుల సయిరాజు ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని,సీనియర్ నాయకులు ఎంచర్ల శేఖర్ యాదవ్,వడ్ల చంద్రశేఖర్, మల్కె మల్లేశం మాజి సర్పంచ్,పసుల నారాయణ సొసైటీ మాజి చైర్మన్, సాధుల ఉషయ్యా,గౌకని మల్లేశం,అక్కెం శ్రీశైలం, కర్ర ఆంజనేయులు , సాదుల నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళనల మధ్య ఇసుక వేలంపాట

### ఇంటి నిర్మాణాల కోసం తెచ్చుకున్నామన్న గ్రామస్తులు

### ప్రజల మాట వినకుండా ఇసుక వేలం వేసిన తాసిల్దార్



**చిలప్‌చేడ్ (జనంసాక్షి) :** ప్రజల ఆందోళన మధ్య ఇసుక వేలంపాట వేసిన చిలప్ చేడ్ తాసిల్దార్ ముసాదిక్ మండలంలోని బండపోతుల్ గ్రామంలో శనివారం నాడు గ్రామస్తుల ఆందోళన మధ్య ఇసుక వేలం వేయడం జరిగింది గ్రామంలో దంపు చేసినటువంటి ఇసుక కుప్పలను ఐదు రోజుల ముందుగా గుర్తించి ముగ్గు వేసి పత్రికా ప్రకటన ఇవ్వగా ఇట్టి సమాచారంతో 17మంది డిడిలు సమర్పించి వేలంపాటలో పాల్గొన్నారు గ్రామంలోని పంచాయతీ ఆఫీస్ వద్ద గ్రామస్తుల ఆందోళన మధ్య ఇసుక వేలం పాట వేయడం జరిగింది సుమారుగా ఇసుక వేలంపాట ఒక్క లక్ష 74 వేల రూపాయలకు వేలంపాట పాడడం జరిగింది వేలంలో పాడినటువంటి డబ్బులను సోమవారం రోజు 3 గంటల వరకు డీడీ రుపంకంగా పేమెంట్ చేయాలని వారికి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సింధుజ ఆర్ ఐ సునీల్ ఎస్సై నర్సింలు ప్రభుత్వ అధికారులు వెంకటేశం, పెద్దలు,భాను,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## క్రీడలతో విద్యార్థులు ఆరోగ్యవంత జీవితం

### యువత అని రంగాల్లో ముందుండాలి

### చేర్యాల మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య

**చేర్యాల (జనంసాక్షి) ,డిసెంబర్ 07 :** క్రీడలతో మానసిక ఉల్లాసం ఆరోగ్యంగా జీవించవచ్చని చేర్యాల మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య అన్నారు. శనివారం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన ఎంఈఓ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం క్రీడలతో మానసిక ఉల్లాసంగా ఆరోగ్యవంతంగా జీవించవచ్చని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, యువత అన్ని రంగాల్లో ముందుండాలని, సిగరెట్లు, గంజాయి అలవాటు పడి యువత మత్తులో మునిగి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. క్రీడల పట్ల ఆసక్తి చూపడం వల్ల ఆరోగ్యంగా, సంతోషంగా జీవించగలుగుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, గ్రామపంచాయతీ సిబ్బంది, యువతీ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత

**శివంపేట (జనంసాక్షి) :** శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు సత్యనారాయణ శనివారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామస్థులు ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శివ్వంపేట పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి శనివారం మృతుడీ కుటుంబాన్ని పరామర్శించి, 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అయితే వెంకట్రాంరెడ్డి ఉదారవాదం గొప్పదని రాజకీయంగా పార్టీలు వేరైనప్పటికీ బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో వెంకట్ రాంరెడ్డి తనదైన శైలిలో మండలంలో మరింత ముందుకు సాగుతూ ఉండడంపై ప్రముఖ వ్యక్తులతో సామాన్య ప్రజలు సైతం ఆయనను మనస్ఫూర్తిగా ప్రశంసిస్తున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదాలు పొందటం నా అదృష్టం



**తూప్రాన్ డిసెంబర్ 7 (జనం సాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలిసి ఆశీర్వాదాలు తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందలా శ్రీనివాస్ తెలిపారు.శనివారం తన పుట్టిన రోజు సందర్భంగా సిఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ ను కలిసి ఆశీర్వాదాలు తీసుకుని పలు విషయాలను తన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన సీఎం తూప్రాన్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

### తపస్ రాష్ట్ర కార్యదర్శి పబ్బతి శ్రీనాకర్ రెడ్డి




**తూప్రాన్ డిసెంబర్ 7 (జనం సాక్షి):** ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, పెండింగ్ మెడికల్ జిపిఎఫ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తపస్సు రాష్ట్ర కార్యదర్శి శ్రీనగర్ రెడ్డి తెలిపారు, ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు అన్నారు.తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ పెండింగ్ డిఏ లను ప్రకటించాలని, పి ఆర్ సి ని ప్రకటించి, వెంటనే అమలు చేయాలని,డిసెంబర్ 17 వ తేదీ నాడు ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు .సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలలో ఖాళీ అయిన స్థానాలను ప్రమోషన్ల ద్వారా నింపాలి అని , ప్రభుత్వ ఉపాధ్యాయులను బోధనేతర పనులకు ఉపయోగించొద్దని, కేజీబీవీ, మోడల్ స్కూల్, గురుకులాలలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ తపస్ రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, తపస్ మహిళా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వరూప రాణి, సుజాత, తుప్రాన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భాను ప్రసాద్, సంతోష్ తపస్ జిల్లా నాయకులు రవీందర్, చక్రవర్తి, వేణు,సుమతి,సంజీవ్, శ్రీకాంత్ రెడ్డి, జ్ఞానేశ్వర్,రాజేశ్వర్,మెట్టు శేఖర్, లక్ష్మీనారాయణ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## దొంతి గోశాలకు 10 వేల రూపాయల గ్రాసం వితరణ

**శివ్వంపేట డిసెంబర్ 7 జనంసాక్షి :** శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో కొలువైన పురాతన వేణుగోపాల స్వామి దేవాలయం యొక్క గోశాలలో ఉన్న పశువులకు 10 వేల రూపాయల విలువ చేసే గడ్డిమోపుల (పశుగ్రాసం) శనివారం శివ్వంపేట వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి అందజేశారు. ఆయన మాట్లాడుతూ సంపాదనలో కొంత భాగాన్ని ఇలా దాన ధర్మాలకు వినియోగించినప్పుడే తనకు ఎంతో సంతృప్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భానగారి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి ఉమా లక్ష్మీ కాంతారావు, ఎల్ఐసీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉన్నారు.



## ప్రజా పాలన విజయోత్సవాలపై కళా ప్రదర్శన

**హత్నూర డిసెంబర్ 7 (జనం సాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్,పౌర సంబంధాల శాఖ అధికారుల ఆధ్వర్యంలో శనివారం మండలంలోని దౌల్తాబాద్, దేవులపల్లి గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారధి శేఖర్ గౌడ్ కళాబృందం కళా ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల్లో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతు భరోసా,రైతు రుణమాఫీ,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,రూ.5 వందలకే వంట గ్యాసు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలను కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హాకీమ్,కళాబృందం సభ్యులు మదన్ సింగ్,రవీందర్, రాజు,శశి ప్రియ,స్వప్న తదితరులు ఉన్నారు.



## కట్ట లక్ష్మి మృతదేహానికి నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 7 (జనం సాక్షి):** నిజాంపేట మండలం నందిగామ గ్రామానికి చెందిన రామాయంపేట మండలం ఓ దినపత్రిక విలేఖరి కట్ట ప్రభాకర్ మాతృమూర్తి కట్ట లక్ష్మి శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి శనివారం నందిగామ గ్రామానికి విచ్చేసి లక్ష్మి మృతదేహానికి నివాళులర్పించి కట్ట ప్రభాకర్ కు మనోధైర్యాన్ని చెప్పారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి.విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ. సంపత్ నందిగామ మాజీ సర్పంచ్ సంగు స్వామి,బిఆర్ఎస్ నాయకులు తిరుమల్, ఆకుల రాములు, నర్సింలు తదితరులు ఉన్నారు.

# మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం ఇది ముమ్మాటికి రైతు ప్రభుత్వం

## పులిమామిడి నవీన్ గుప్తా

**శివ్వంపేట డిసెంబర్ 7 (జనంసాక్షి) :** మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పేర్కొన్నారు. సన్న రకం వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు ఆధానంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తానని ఎన్నికలల్లో చెప్పిన మాటకు కట్టుబడి, ఈ వర్షాకాలం రైతులు పండించిన సన్నరకం వడ్లకు క్వింటాలుకు అదనంగా రూపాయలు 500 చొప్పున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు. ఎవరు కష్టపడి పంట పండిస్తారో వారిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో వారినీ కాపాడుకోవాలని ఉద్దేశంతో ఈ ప్రజా ప్రభుత్వం సన్నవడ్లకు అందిస్తున్న బోనస్ పథకం ద్వారా ఎంతో మంది రైతుల ఖాతాలలో జమ అవుతున్న డబ్బులను చూసి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఏ ప్రభుత్వం కూడా ఇలా కష్టపడి పంట పండించిన రైతులకు ప్రోత్సాహం అందించలేదు. గత BRS ప్రభుత్వంలో కొండలకు గుట్టలకు, చెరువు, కుంటలకు, అలాగే రోడ్లు, భవనాలకు ఈ రకంగా ఎంతోమంది దల్లాలి గాండ్లకు డబ్బులు ఇచ్చిందని



ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. వడ్లు కాంటా పెట్టిన 48 గంటలలో డబ్బులు జమ అవుతున్నవన్నారు. అలాగే గత ప్రభుత్వ మాదిరిగా ప్రతిగింజను కొంటామని చెప్పి మధ్యలో కొనుగోలు ఆపేసి రైతులు రోడ్డు మీద పడేసినట్లుగా ఈ మా ప్రభుత్వములో ఎక్కడ కూడా రైతులు రోడ్డెక్కిన దాఖలాలు లేవనీ, రైతుల పండించిన ప్రతి గింజను కొనేవరకు కొనుగోళ్లు ఆపకుండా రైతులకు అన్ని విధాలా న్యాయం చేసిందని నవీన్ గుప్తా గుర్తు చేశారు. ఇప్పటివరకు 21 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిందని చెప్పారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు చొప్పున పంట నష్ట పరిహారం కూడా చెల్లించడం జరిగిందన్నారు. రైతు బీమా కోసం ప్రభుత్వమే ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించిందన్నారు. వచ్చే సంక్రాంతి నుంచి రైతు భరోసా పథకం కింద పంట సాగు చేసిన రైతాంగానికి ఎకరానికి 15 వేల రూపాయలు వారి ఖాతాలో వేయబోతుందని నవీన్ గుప్తా వెల్లడించారు. ఇది రైతు ప్రభుత్వమని ఆనాటి నుంచి రైతులను కాపాడుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు.

# తడి పొడి చెత్తను వేరువేరుగా వేయండి

### ఇంటింటికి తడి, పొడి చెత్త బుట్టలు పంపిణీ

### కౌన్సిలర్ నాగరాజు గౌడ్

**సదాశివపేట డిసెంబర్ 7(జనం సాక్షి) :** పట్టణ ప్రజలు తడి పొడి చెత్తను వేరు వేరు బుట్టల్లో వేయాలని సదాశివపేట 19 వ వార్డు కౌన్సిలర్ నాగరాజు గౌడ్ సూచించారు. శనివారం సదాశివపేట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కౌన్సిలర్లు పురపాలక సంఘం ఆధ్వర్యంలో తడి పొడి చెత్త బుట్టిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని 19 వ వార్డు కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్ వార్డులోని ప్రజలకు ఇంటింటికి తడి పొడి చెత్త బుట్టిలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పట్లూరు నాగరాజు



గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా తడి పొడి చెత్తను వేరువేరుగా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుండు రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ,నాయకులు తుకారాం,మున్సిపల్ అధికారులు,వార్డ్ మహిళలు పాల్గొన్నారు.

## హల్దీ వాగు నుండి మట్టి తరలిస్తున్న 3 హిటాచి టిప్పర్లు స్వాధీనం

**తూప్రాన్, డిసెంబర్ 7( జనం సాక్షి) :** బొమ్మరం శివారులో గల హలీబాగనుండి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న ఒక హిటాచి మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు తాసిల్దార్ జ్ఞాన జ్యోతి తెలిపారు గతం రెండు మూడు రోజులుగా అల్లి వాగు నుండి మట్టిని తన పొలంలోకి తరలిస్తున్న విషయాన్ని గ్రామస్తులు ప్రతిఘటి తిప్పలను పట్టుకున్నారు పట్టుబడిన టిప్పర్లు పరారవుతున్న క్రమంలో గ్రామస్తులు వెంబడించి టైర్ల గాలి తీసివేశారు వెంటనే తహసిల్దార్ ఫిర్యాదు చేయగా నానజ్యోతి ఆరే ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి వచ్చి ఒక హిటాచి మూడు టిప్పర్లను స్వాధీనం చేసుకున్నారు అక్రమ మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.



## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నేత ఆర్థిక సాయం



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 07 :** చేర్యాల మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కాటం భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆ వార్డు ఇంచార్జి అంబటి రాము గౌడ్ తన వంతు సహాయంగా మానవ దృక్పథంతో శనివారం ఆయన ఇంటికి వెళ్లి 5వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరంకుశం వెంకటేష్, కాటం ప్రవీణ్, కాటం బాల్ నర్సు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విజయోత్సవాల్లో భాగంగా ఆట పోటీలు



**ఝరాసంగం, డిసెంబర్ 7 (జనం సాక్షి):** ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలు గ్రామీణ యువకులకు ఓ వరమని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ(మండల ప్రత్యేక)అధికారి లలిత కుమారి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో సీఎం కప్ ఆట పోటీలను మండల అభివృద్ధి అధికారి సుధాకర్ తో కలిసి ప్రారంభించారు. యువకులు ఝరాసంగం మండలం నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ అంజమ్మ, సూపర్వైజర్ అనిత కుమారి, ఏపీఓ రాజ్ కుమార్, ఏపిఎం టిక్యా నాయక్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**కొండాపూర్ డిసెంబర్:7( జనం సాక్షి) :** సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మండల పరిధిలోని తొగర్ పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారుని కుటుంబానికి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి సౌజన్యంతో పదిహేను వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం చెక్కు. పాపిరెడ్డి, గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి, మాట్లాడుతూఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రజలకు ఎప్పటికప్పుడు అన్నివేళలా అందుబాటులో ఉండి వివిధ అనారోగ్య కారణాల వల్ల చికిత్స చేయించుకున్న వారికి వైద్యం కోసం అయినా ఖర్చులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లిన వెనువెంటనే బాధ్యతరహితంగా బాధిత కుటుంబాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందజేయుటకు ప్రత్యేక చొరవ తీసుకొని చెక్కులు ఇప్పిస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి, మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, మాజీ గ్రామ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ శివరాజ్, సీనియర్ నాయకులు జంగం సామి,గజ్జల మల్ రెడ్డి, ప్రభు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



## రెండు కుంటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన నవీన్ గుప్తా

**శివ్వంపేట డిసెంబర్ 7 (జనంసాక్షి) :** బాధిత కుటుంబాలను ఆదుకునే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా స్పష్టం చేశారు. మండల పరిధి లోని చండి గ్రామానికి చెందిన నిజ్జని చంద్రయ్య అనారోగ్యముతో మరణించిన విషయం తన అను నాయుల ద్వారా తెలుసుకున్న పులిమామిడి నవీన్ గుప్తా శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియపరిచి, బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల తన సొంత డబ్బుతో ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన నిజ్జని శ్రీకాంత్ ప్రమాదానికి గురి అయ్యి కోమాలో ఉన్న విషయం తెలుసుకున్న మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని కలిసి వారికీ కూడా వైద్య ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయల తన సొంత డబ్బులను దవాఖానాలో అందజేశారు. బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నారాగౌడ్, చండి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, సతీష్ గౌడ్, ఈసారపు రాజుగౌడ్, శ్రీనివాస్ గౌడ్, భూపాల్ రెడ్డి, బసనగారి కరుణాకర్,రఘుపతి గౌడ్, వెంకటేష్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## 14 గ్రామపంచాయతీలలో 14,789 ఓటర్లు



**తూప్రాన్ డిసెంబర్ 7 (జనంసాక్షి) :** తూప్రాన్ మండలం లోని 14 గ్రామపంచాయతీ లాలో 114 వార్డులలో పురుషులు 7244 మహిళల 7545 మొత్తము ఓటర్లు 14789 ఉన్నట్లు ఎంపీడీవో శేషాద్రి తెలిపారు ఓటర్ లిస్ట్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రదర్శించినట్లు తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో సాయికుమార్ బాబా ప్రత్యేక పూజలు



**శివ్వంపేట డిసెంబర్ 7 (జనంసాక్షి) :** పూడూరు గ్రామంలో కొన్ని సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మొత్తం రాతితో నిర్మించిన హరి హర నందన అయ్యప్ప స్వామి దేవాలయాన్ని శనివారం సాయి గీతా ఆశ్రమం వ్యవస్థాపకులు సాయికుమార్ బాబా ఈ అయ్యప్ప ఆలయాన్ని సందర్శించి ఆలయ ధర్మకర్త అయిన రొండా మల్లారెడ్డి గురుస్వామితో కలిసి దేవాలయంలో స్వామివారినీ దర్శించుకొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విశేషమైన రోజున అయ్యప్ప స్వామిని దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. పూజల తదుపరి వేద ఆశీర్వచనం తో స్వామివారి తీర్థ ప్రసాదాలను సాయికుమార్ బాబాకు అందజేసి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

**దేదీప్యమానంగా సుబ్రహ్మణ్య షష్టి**

పార్వతీ పరమేశుల ద్వితీయ పుత్రుడు సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని పూడూరు హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ ధర్మకర్త రొండా మల్లారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేద పండితులు, అయ్యప్ప మాలాధారణ స్వాములు, అలాగే భక్తజన సందోహం మధ్యన సుబ్రహ్మణ్య స్వామివారికి పంచామృతాలతో అభిషేకం అర్చన, విశేష పూజలు చేపట్టారు. పూజలు ముగిసిన తర్వాత భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి కుటుంబ సభ్యులు రంజిత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, బాల్య స్నేహితుడు నాగేశ్వర్ రావు, సామాన్య భక్తులతో పాటు అయ్యప్ప మాలాధారణ చేసిన స్వాములు పెద్దసంఖ్యలో పాల్గొని తన్మయత్వం పొందారు.

## విద్యుత్ ప్రమాదంలో చినిగెపల్లి గ్రామ రైతు మృతి



**న్యాల్ కల్, డిసెంబర్ 07, (జనం సాక్షి) :** రబీ పంటలో సాగు చేసిన ఉలిగడ్డ పంటకు చెరువు ద్వారా నీరందించేందుకు వెళ్లిన ఓ రైతు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మండలంలోని చినిగెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబీకులు, హద్నూర్ ఎస్సై చల్లా రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చినిగి పల్లి గ్రామానికి చెందిన రైతు చేల రామ్ రెడ్డి (49) శనివారం ఉదయం గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలంలో సాగులో ఉన్న ఉల్లి పంటకు నీరు అందించేందుకు మోటార్ ను స్టార్ట్ చేసేందుకు అది పనిచేయకపోవడంతో చెరువు సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద మోటార్ కు సంబంధించిన విద్యుత్ తీగలను సరిచేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. దీంతో విద్యుత్ ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ముగ్గురి సంతానం. మృతుడి భార్య చేల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. విద్యుత్ ప్రమాదంలో రైతు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మండల విద్యుత్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. విద్యుత్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన రైతు కుటుంబానికి విద్యుత్ శాఖ వారి నుండి ఆర్థిక సహాయం అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ మేరకు జిల్లా విద్యుత్ శాఖకు రైతు మృతి చెందిన వివరాలను పంపనున్నట్లు తెలిపారు.

## అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలి



**మల్దకల్ డిసెంబర్ 7(జనంసాక్షి)** మల్దకల్ ప్రాజెక్టు పరిధిలోని సిడిపిఓ హేమలత ఆధ్వర్యంలో గట్టు మండలంలోని అంగన్వాడి టీచర్లకు శనివారం సమావేశం జరిగింది.ఈ మీటింగ్ లో టీచర్స్ సమయపాలన పాటించాలని ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం గురించి పోషణ ట్రాకర్ ఎన్ హెచ్ టి ఎస్ పై అవగాహన గ్రోత్ మానిటరింగ్ పైన అవగాహన జరిగింది.ఖచ్చితమైన బరువులు ఎత్తు యాప్ లో ఎక్కించే విషయంపై అవగాహన కల్పించడం జరిగింది.ఏఎల్ఎంఎస్ కోఆర్డినేటర్ ప్రముఖ సురేష్ హాజరయ్యారు.ఎస్ ఎస్ ఎఫ్ పి గురించి టీచర్ల కు బాలామృతం ప్లస్ పై మళ్లీ అవగాహన కల్పించడం జరిగింది.తర్వాత గవర్నమెంట్ పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాలకు గట్టు మండలంలోని యూనిఫామ్స్ టేబుల్ ప్లే మాథ్స్ ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో సూపర్వైజర్ యామిని, వాసంతి, సంధ్యారాణి,వెంకటేశ్వరమ్మ, తేల్లమ్మ పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన బిజెపిని పటిష్టం చేయాలి

### బిజెపి సీనియర్ నేత నర్సన్ గౌడ్



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** గ్రామ గ్రామాన బిజెపిని పటిష్టం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి సీనియర్ నేత నర్సన్ గౌడ్ పిలుపు నిచ్చారు.మరికల్ మండలం, మాధవరం గ్రామంలోని 256, 257 బూత్ కమిటీలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.ఈ ఎన్నికలు బిజెపి జిల్లా నాయకులు నర్సన్ గౌడ్, తిరుపతి రెడ్డి, మండల నాయకులు భాస్కర్ రెడ్డి, రాజేష్ యాదవ్, ఎం, వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగాయి.256 బూత్ కమిటీ అధ్యక్షులుగా డి, ఆంజనే యులు, ప్రధాన కార్యదరగా డి, శ్రీనివాసులు,257 బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎం, సాయిరాం, ప్రధాన కార్యదర్శిగా ఎం, నరేష్, అలాగే భస్తిప్రముఖ్, మన్ కి బాత్ ప్రముఖ్ ,వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ లుగా, రమేష్, చేన్నకేశవులు, భీమన్న, బాలరాజ్, అరుణ్ కుమార్, మోనేష్, తిరుపతమ్మ, మన్నేమ్మ, రాజేష్, రాము, రాఘవేందర్, అనిల్ కుమార్ రెడ్డి, మోహన్ కుమార్, దేవరకద్ర శ్రీను, హరిజన్ ఈదప్ప, బాలస్వామి, శిరీష, వాసవి, తదితరులను ఎన్నుకున్నారు,ఈ కార్యక్ర మంలో విజయ్ రెడ్డి, కుమ్మరి తిరుపతి, నిఖిల్, స్వామి, మహేష్, రామాంజనేయులు, బాలకృష్ణ, బాలస్వామి, రంజిత్, మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,



## ఘనంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి దంపతుల వివాహ మహోత్సవ వేడుకలు

**మక్తల్ డిసెంబర్ 07 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ్యుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిట్టెం సుచరిత దంపతుల వివాహ మహోత్సవ వేడుకలను శనివారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఉదయము స్థానిక శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో వారి దాంపత్య జీవితం ఎల్లకాలం కళకళలాడి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్వగృహంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, మక్తల్ మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేన్, మొగులప్ప, జగ్గలి రాములు, మాగానూరు మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచి హుస్సేన్, వన్నెకారి రాజు, జుట్ల సాగర్, ఈశ్వర్ యాదవ్, బండారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు



**మక్తల్ డిసెంబర్ 07 (జనంసాక్షి) :** మక్తల్ నియోజవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు జోరుగా కొనసాగుతున్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పోలీస్ బ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు బక్కని నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కేంద్ర కార్యాలయం అమరావతి నుండి ఆంధ్ర, తెలంగాణ అండమాన్ నికోబార్ అక్టోబర్ 26 తేదీ నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 71400 సభ్యత్వం పూర్తయిందని తెలిపారు. గతంలో సభ్యత్వం చేసిన వారికి ప్రమాదవశాత్తు మరణించిన వారికి 2 లక్షల రూపాయల చొప్పున 10 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. విద్య ఆరోగ్యం సంబంధించి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థాపించిన ఎన్టీఆర్ స్కూల్లో గండిపేటలో తెలంగాణకు చెందిన తల్లిదండ్రులేని పిల్లలకు ఉచిత విద్యను అందిస్తున్నామని అన్నారు. సభ్యత్వం చేసిన వారికి 2 లక్షల బీమా సౌకర్యం ఉండగా నేడు 5 లక్షల రూపాయల బీమా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్ట్రీ బ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ శాసనసభ్యులు బక్కని నరసింహులు ఆధ్వర్యంలో మక్తల్ మండలంలో వందమంది సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడక్ కమిటీ సభ్యులు రాములు యాదవ్, మధుసూదన్ రెడ్డి, మొగులప్ప, నాయకులు అంజనేయులు, అక్షయ్ కుమార్ రెడ్డి, షేక్ బాషా, ఎల్లప్ప, వెంకటేష్, ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తపస్ కృషి

### తపస్ జిల్లా సమావేశంలో జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడడమే తపస్ అంతిమ లక్ష్యమని జిల్లా అధ్యక్షులు శేరి కృష్ణారెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఆదర్శ బీఈడీ కళాశాలలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన బాధ్యతలను ఉపాధ్యాయులకు అప్పగించి బలి చేయవద్దని అన్నారు.మొగులూరు ఘటనలో సస్పెండ్ కు గురైన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని తీర్మానించారు. ఉపాధ్యాయులను బోధన కార్యక్రమాలకు మాత్రమే వినియోగించుకోవాలని బోధనేతన కార్యక్రమాలకు వినియోగించడం వల్ల విద్యా ప్రమాణాలకు ఆటంకం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, గుంపు బాలరాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి నరసింహ, కోశాధికారి కిషోర్ కుమార్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు గౌరవాధ్యక్షులు జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## నేడు శ్యాసన్‌పల్లిలో ఆర్ఎస్ఎస్ పత సంచలన్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** నారాయణపేట మండలం శ్యాసన్ పల్లిలో ఈ నెల 8న ఆర్ ఎస్ ఎస్ ఎక్లాస్ పూర్ ఉపఖండం వార్షికోత్సవం సందర్భంగా దాదాపు 250 మంది పూర్తి గణవేష్ తో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు పత్త సంచలన్ నిర్వహిస్తారని ఖండ కార్యవాహ్ మ్యాడం లక్ష్మణ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా వల్లంపల్లి కృష్ణ మూర్తి,పాలమూరు విభాగ కార్యవహ్ పత్తికొండ రాము పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**మక్తల్ డిసెంబర్ 07 (జనంసాక్షి) :** మండల పరిధిలోని సంగంబండ గురుకుల పాఠశాల విద్యార్థిని శివమణి ఈనెల 1న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ లో జరిగిన జిల్లా స్థాయి సీనియర్ మహిళ కబడ్డీ ఎంపికలో అసమాన క్రీడ నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ కోచ్ విశ్రాంత పిఈటి బి.గోపాలం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ మహిళా సీనియర్ పోటీలకు ఎంపికైన శివమణి ఈనెల 8 నుండి 10 వరకు హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని వారు తెలిపారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శివమణిని పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, కోచ్ బి .గోపాలం, పీఈటీలు వేదవతి, శ్రీలత, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు అభినందించారు.




## రాయికోడ్ మండల తపస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

**రాయి కోడ్ డిసెంబర్ 7 (జనం సాక్షి) :** తపస్ మండల అధ్యక్ష కార్యదర్శి లను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తపస్ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప ఆధ్వర్యంలో ఈ ఎన్నికను నిర్వహించారు. అధ్యక్షునిగా యాదయ్య (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగితం) ప్రధాన కార్యదర్శి గా రమేష్ నాయక్ (ప్రాథమికోన్నత పాఠశాల కోడూర్)లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు యాదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమం లో న్యాల్ కల్ మండల అధ్యక్షులు కృష్ణ , ఝరాసంగం మండల అధ్యక్షులు కృష్ణ , మండలంలోని పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు





**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా చేనేత కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కలిగించారు.

ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత రంగంలో జీవనోపాధి పొందుతున్న చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వస్త్రాల తయారీలో వస్తున్న ఆధునాతన సాంకేతిక మార్పుల కారణంగా చేనేత రంగంలో కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికి, నూతన డిజైన్లు, వైవిధ్యతతో వస్త్రాల తయారీతో ముందుకు పోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న కు చేయూత ద్వారా చేనేత కార్మికుడు పొదుపు చేసుకున్న డబ్బుకు రెండింతలు ప్రభుత్వం వాటాగా వారి అకౌంట్లలో జమ చేస్తుందని అన్నారు. నేతన్న బీమా ద్వారా చనిపోయిన కార్మికుని కుటుంబ సభ్యులకు 5 లక్షల బీమా చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేతన్నకు చేయూత ద్వారా 2 కోట్ల15 లక్షల 59 వేల రూపాయల చెక్కును అందచేశారు. తొలుత సమావేశంకు హాజరైన చేనేత కార్మికులు ప్రభుత్వ పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధి జరిగిందో వివరించారు. సమావేశంలో చేనేత కార్మికులను అదనపు కలెక్టర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో చేనేత, జౌళి శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగ లత, సహాయ సంచాలకులు బాబు, బిక్షప్ప, అభివృద్ధి అధికారి రాజేష్ బాబు, సహాయ అభివృద్ధి అధికారులు లావణ్య, విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూపల్లి గ్రామంలో అంబేద్కర్ గ్రామ కమిటీ ఎన్నిక

**చారకొండ , డిసెంబర్ 7 (జనం సాక్షి)** చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గా ఆరెకంటి నిరంజన్, ఉపాధ్యక్షులు గా ఈరగల్ల ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి గా అంకిళ్ల ప్రశాంత్ కుమార్, కార్యదర్శి గా జంతిక ఆంజనేయులు కోశాధికారి గా కొండేటి పరశురాములు, ప్రధాన సలహాదారులు గా కంబాలపల్లి మధు, మల్లాపురం మహేష్, క్రీడ కార్యదర్శి గా బాలస్వామి, సాంస్కృతిక కార్యదర్శి గా అంకిల్ల మల్లికార్జున్, మీడియా ఇన్చార్జ్ గా మల్లెపాకుల మైపతి, గౌరవ సలహాదారుగా జోగు యుగంధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆరెకంటి నిరంజన్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జులను నాయకులు ఘనంగా సన్మానించారు . కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు నకినమోని వెంకటయ్య యాదవ్ తో పాటు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఎంపి, ఎమ్మెల్యేలను సన్మానించిన టియుడబ్ల్యుజేఎఫ్ నాయకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట వచ్చిన ఎంపి డి కే.అరుణ,ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డిలను శనివారం టి యు డబ్ల్యు ఎఫ్ నాయకులు కలిసి ఘనంగా సన్మానించి మెమెంటో ప్రధానం చేశారు.ఈసందర్భంగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఇళ్ళ స్థలాలు,హెల్త్ కార్డులు,రైల్వే పాసులు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎంపి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు లొట్టి శీను,కార్యదర్శి మాధవ్,నాయకులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణను ఎవరూ అడ్డుకోలేరు

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ



**చారకొండ, డిసెంబర్ 7 (జనంసాక్షి)** ఎస్సీ వర్గీకరణను ఎవరూ అడ్డుకోలేరని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ అన్నారు. రిజర్వేషన్లలో తమ వాటాను తాము కోరడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎ స్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని చారకొండ మండల నాయకుడు ఎదిరే పర్వతాలు అధ్యక్షతన నిర్వహించారు. కార్య క్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ అమలు జరగకుండా అడ్డుపడుతున్నది మాలల్లోని స్వార్థపరులేనని అన్నారు. వర్గీకరణకు 59 ఉపకులాలు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో హామీ ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా అమలు చేయకపోవడం సిగ్గు చేట న్నారు. మాదిగలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు మాదిగ, సీనియర్ నాయ కులు దుబ్బ నాగేశ్ మాదిగ, కాటిక రామ స్వామి మాదిగ, ఎమ్మా ర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తుడుం కిరణ్, మాజీ ఉపసర్పంచ్ పసుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య , రాజు , మల్లేష్, రాంబాబు , వినోద్ , శ్రీకాంత్, కృష్ణయ్య , వెంకటయ్య , రవితేజ, చిన్న, రాజు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ల సాధనకై రిలే నిరాహార దీక్ష

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 7 (జనంసాక్షి) :** విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ల సాధన కొరకు శనివారము రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నిరసన దీక్షలో బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు, పి డి ఎస్ యు విద్యార్థి సంఘం అధ్యక్షులు రాజు, టి యు టి ఎస్ రాష్ట్ర సంస్కృతిక కన్వీనర్ గౌరీ శంకర్, గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి నరసింహులు, టి పి యు ఎస్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరేష్, టి పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు తిమ్మప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి సాతర్ల రఘు, రాష్ట్ర సహాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్,వివిధ ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు ఈ రిలే దీక్షలకు వచ్చి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు ఉషనప్ప, ప్రధాన కార్యదర్శి గోపాల్, సమగ్ర శిక్ష ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు అమలు చేయాలి

**మక్తల్ డిసెంబర్ 07 (జనంసాక్షి) :** రెండు సంవత్సరములుగా పెండింగ్ లో ఉన్నా లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులు వెంటనే చెల్లించాలని కోరుతూ ఈనెల 10న చలో హైదరాబాదును విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్ డిమాండ్ చేశారు. శనివారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పారితోషికం పేరుతో ఆశాలను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారని అన్నారు. ఆశాలకు కనీస వేతనం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పుంజనూరు ఆంజనేయులు, గోవిందరాజులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయం మంజూరులో జేజమ్మ కృషి మరువలేనిది

### బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి



**మక్తల్ డిసెంబర్ 07 (జనంసాక్షి) :** నవోదయ విద్యాలయం మంజూరులో జేజమ్మ కృషి మరువలేనిదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజక వర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతున్నారని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఏ నాయకునికి సాధ్యం కానీ పనిని చేసి చూపించిన జేజమ్మ. మహబూబ్‌నగర్ కి మంజూరైన నవోదయ విద్యాలయమే అందుకు నిదర్శనం. అరుణమ్మ అంటే ఒక శక్తి, జేజమ్మ అంటే ఒక భక్తి ఇవి రెండు సామాన్య ప్రజలకు ధైర్యాన్నిచ్చేవే, ప్రతిపక్ష నాయకులకు వెన్నులో వణుకుపుట్టిస్తూ, అభివృద్ధిపథంలో ముందుకు వెళ్తున్న జేజమ్మని చూసి తెలంగాణ ప్రజానీకం పులకించి పోతుంది. 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదివే బాలబాలికలకు అత్యున్నతమైన, నాణ్యమైన చదువును అందించే నవోదయ విద్యాలయం మన పాలమూరుకు రావడం మనందరి అదృష్టంగా భావిస్తూ, నారాయణ పేట జిల్లాకి ఎన్నోసంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సైనిక్ స్కూల్ కూడా త్వరలో తీసుకొస్తానని తెలియజేసిన జేజేమ్మకి జేజేలు పలుకుదాం అన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హోంగార్డులు



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 7 జనం సాక్షి :** హోమ్ గార్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారము రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జోగులాంబ గద్వాల జిల్లా హోమ్ గార్డ్స్. డిసెంబర్ 6, హోమ్ గార్డ్స్ స్థాపన దినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తున్న హోమ్ గార్డ్స్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.హోమ్ గార్డ్స్ పట్ల ఆత్మీయతను చాటుతూ, రాష్ట్ర ప్రభుత్వం హోమ్ గార్డుల దినభత్యం రూ. 921 నుండి రూ. 1000కి పెంపు, వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు రూ. 100 నుండి రూ. 200కి పెంపు,విధుల నిర్వహణలో సహజమరణం పొందిన, ప్రమాదవశాత్తు మరణం కలిగిన హోమ్ గార్డ్స్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీమ్ ను హోమ్ గార్డ్స్ కు వర్తింపచేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని,ఇవన్నీ కూడ జనవరి నెల 2025 నుండి అమలు లోనికి వస్తాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇన్చార్జ్ ఆర్ఎస్ఐ విజయ భాస్కర్, హోంగార్డ్స్ రాజశేఖర్, పరశు రాముడు, కృష్ణ, యుగంధర్, ఈశ్వరమ్మ, సురేఖ, ప్రమీల, కురుమన్న, బి.కృష్ణ, శ్రీనివాస్, నిజాముద్దీన్, హుస్సేన్ లు పాల్గొన్నారు.

## మహా నిరసన దీక్ష కార్యక్రమా గోడ పత్రిక ఆవిష్కరణ



**నర్వ (జనం సాక్షి):** నర్వ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు,317 జీవో వల్ల నష్టపోయిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ స్థానికత ఆధారంగా కేటాయింపులు జరపాలని కోరుతూ నేడు హైదరాబాదులో తలపెట్టిన మహా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శ్రీశైలం,ప్రకాష్ లు తెలిపారు. శనివారం నర్వ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరసన దీక్ష కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఉపాద్యాయులతో కలిసి ఆవిష్కరించారు.నేటి నిరసన దీక్ష కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో హాజరై తమ నిరసన తెలియజేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులు శ్రీశైలం, ప్రకాష్ మధుసూదన్ రాజురఘు,మన్యం,మురళీ ప్రసాద్,విజయ్ కుమార్ మల్లేష్ సురేష్,స్నేహ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు డాక్టర్లకు మధ్య అవగాహన పెంచాలి



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 7 జనం సాక్షి :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ప్రైవేట్ హాస్పిటల్లో జరుగు తున్న పరిమాణాలు ప్రజలు భయాం దోళకు గురి అవుతున్నారని పేషంట్ లకు డాక్టర్ లకు మధ్య అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.ఈ విషయంపై డి ఎం అండ్ హెచ్ ఓ సిద్ధప్పను కలిసి వినతి పత్రం అందజేసినట్టు ఆయన తెలిపారు. సీరియస్ ఉన్న పేషంట్ లను పెద్ద ఆసుపత్రికి రెఫర్ చెయ్యాలనీ.ప్రజల ప్రాణాలతో చెలగటం చేయరాదని అనవసరమైన రిస్క్ తీసుకోకుండా వారికి సరియైన వైద్యం చెయ్యాలనీ,సీరియస్ ఉన్న పేషంట్ల విషయంలో గవర్నమెంటు హాస్పిటల్ కి రిఫర్ చెయ్యాలనీ గత కొద్ది రోజులుగా గద్వాల ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుతున్న పరిమాణాలు చాల ఇబ్బంది కరంగా ఉన్నాయని ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు రోడ్డున పడ్తున్నాయాని, ఇటువంటి పరిమాణాలు మళ్లీ మళ్లీ జరగకుండా డాక్టర్ లకు ప్రజలకు మధ్య సరియైన అవగాహన ఉండడం ఏంతో అవసరమని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

## విద్యార్థులకు డిక్షనరీలను పంపిణీ



**మల్దకల్ డిసెంబర్ 7(జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ మల్దకల్ మండలం మద్దెలబండ గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీలను అడ్వకేట్ గోపాల్ తో కలిసి,మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యార్థులు మంచిగా చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.మన గ్రామం పేరును రాష్ట్రస్థాయిలో తీసుకురావాలని కోరారు. రాబోయే రోజుల విద్యార్థులకు చదువు కోసం ఈ ఆపద వచ్చిన మా సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుమారస్వామి, కేకే,వెంకటేష్,తిమ్మప్ప గౌడ్, గంగాధర్, కామేష్, వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఇంట్లో భారీగా బంగారం చోరీ



**శ్రీరంగాపూర్ డిసెంబర్ 7 (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అలివేలమ్మ లేట్ రాజన్న గౌడ్ ఇంటిలో గత రాత్రి కింది ఇంటికి తాళం వేసి పై ఇంటిలో నిద్రపోగా తాళాన్ని పగలగొట్టి చోరీ చేశారు. ఇంట్లో బీరువాను పగలగొట్టి నాలుగున్నర తులాల బంగారాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు వెళ్లింది. ఈ మేరకు ఎస్సై వెంకటేశ్వర్లు క్లూస్ టీం విజిట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఊర్కొండ మండలానికి ఎమ్మెల్యే రాక



**ఊర్కొండ డిసెంబర్ 7 ( జనం సాక్షి) :** మండలంలోని పలు గ్రామాలలో నేడు అభివృద్ధి కార్యక్రమాలలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొంటారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ నిఖిల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముచ్చర్ల పల్లి, రాచలపల్లి,గుణగుంటపల్లి, జకినాల పల్లి, ఇప్పపహాడ్ గ్రామాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని ఇట్టి కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పాల్గొనాలని తెలిపారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడులు



**మక్తల్ డిసెంబర్ 07 (జనంసాక్షి) :** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో టేకులపల్లి గ్రామ శివారులోని పంట పొలాల్లో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతుండగా పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు దాడులు నిర్వహించారు. అనంతరం 8 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి 19,000 రూపాయలు, 10 బైక్ లు, 04 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని 8 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## తల్లిదండ్రుల సమావేశం విజయవంతం

### లెక్చరర్స్ కృషి అభినందనీయం ప్రిన్సిపాల్ రామిరెడ్డి





**కల్వకుర్తి, డిసెంబర్ 7 (జనంసాక్షి) :** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి. రామిరెడ్డి అధ్యక్షతన విద్యార్థి తల్లిదండ్రుల సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తల్లిదండ్రులు పెద్ద మొత్తంలో హాజరు కావడం జరిగింది .ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు చక్కటి విద్యాబోధన అందిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణ దేశభక్తి భావాలని పెంపొందించి జిల్లా రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు తెప్పించడంతో పాటుగా విద్యార్థుల సర్వతముఖాభివృద్ధికి అధ్యాపకుల కృషి అభినందనీయం అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చక్కటి విద్యాబోధన,క్రమశిక్షణ అందించడంతో లెక్చరర్స్ ప్రిన్సిపాల్ పై నమ్మకం, విశ్వాసంతో మా బిడ్డల్ని కళాశాలకు పంపించాము అని మాలాంటి పేదింటి విద్యార్థుకు చక్కటి చదువుతో పాటుగా ఎంసెట్, నీట్ , గ్రూప్స్ కానిస్టేబుల్ పోటీ పరీక్షలు కు మంచి సూచనలు ఇస్తున్నారని పేరెంట్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేణయ్య , అధ్యాపకులు రమాకాంత్, సదానందం గౌడు, లక్ష్మి కాంత్ సాగర్ , శ్రీనివాస్ రాజేష్, భీమేష్, మల్లేష్, పరుశురాం, బాలరాజ్, గిరిబాబు,మహబూబ్ అలి, జుబేర్, బిలికిస్ ఫాతిమా, లక్ష్మయ్య, నర్సింలు ,హైమద్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థి మృతి.. ఎమ్మెల్యే దిగ్భ్రాంతి



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 07 (జనంసాక్షి) :** పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో ఆటలాడుతూ అస్వస్థ తకు గురై మృతి చెందిన విద్యార్థి సాయి పుతిన్ కుటుంబ సభ్యులను శనివారం సాయంత్రం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. పెద్దమందడి మండలం బలిజపల్లి జంగమయ్యపల్లి జంట గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయి పుత్తిన్ అనే విద్యార్థి పాఠశాలలో నిర్వహించిన ఆట పోటీలలో పాల్గొని ఆటలాడుతూ అస్వస్థతకు గురయ్యాడు. ఉపాధ్యాయులు తమ కుమారుడు అస్వస్థకు గురయ్యాడని ముందరి తండాకు చెందిన తల్లిదండ్రులు నీలమ్మ, రవికి సమాచారం అందించారు. వెంటనే పాఠశాలకు వెళ్లి తన కుమారుడితో మాట్లాడింది, తనకు ఏం కాలేదని ఆట ఆడిన సమయంలోకాస్త కళ్ళు తిరిగినట్లుగా ఉందని ఇప్పుడు బాగానే ఉన్నానని కుమారుడు అనడంతో తల్లి తిరిగి ఇంటికి వెళ్ళిపోయింది. అనంతరం విద్యార్థులు కలిసి భోజనం చేసిన సాయి పుతిన్ మళ్లీ తోటి విద్యార్థులు కలిసి ఆడుతున్న క్రమంలో ఒక్కసారిగా కళ్ళు తిరిగి కింద పడిపోయాడు. ఉపాధ్యాయులు హుటాహుటిన విద్యార్థిని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో విద్యార్థికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు నిర్ధారించినట్లు కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించారు. వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారులు ఆర్డీఓ,తహసీల్దార్, ఎస్సై, డిఎంహెచ్వో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థి మృతిపట్ల పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడేలా తగు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వారికి ఆదేశాలు జారీ చేశారు.



## దండు ఆనంద్ ను సన్మానించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మాగనూర్ డిసెంబర్ 07 (జనంసాక్షి)** మాగనూరు మండలం నుండి నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దండు ఆనంద్ ను శనివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు, యువతను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి మండలంలో పార్టీ బలేపేతం కోసం కష్టపడి పని చేయాలని సూచించారు.

## వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు



**శ్రీరంగాపూర్ (జనంసాక్షి) :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో శ్రీరంగాపూర్ మండలం జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి కేశృతి సన్నాఫ్ వెంకటేష్ అమ్మాయి మొదటి స్థానం గెలుపొందిన ఆ విద్యార్థిజి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిగారి ద్వారా ప్రశంస పత్రము మరియు మెమోంట్ అందజేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థిని పాఠశాలలో మండల అభివృద్ధి అధికారి రవి నారాయణ మండల పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని ప్రశంసించారు.

## నేడు కల్వకుర్తిలో బిజెపి బైక్ ర్యాలీ

### బీజేవైఎం కల్వకుర్తి కన్వీనర్ కొప్పుల శివ



**కల్వకుర్తి (జనంసాక్షి) :** ఈ నెల 8న కల్వకుర్తిలో బిజెపి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కల్వకుర్తి బీజేవైఎం కన్వీనర్ కొప్పుల శివ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందుకు ఆరు గ్యారంటీలు అనేక పథకాలు ప్రజలకు అందజేస్తామని వాగ్దానాలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన కూడా ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాలు చెప్పి ఏ పథకం కూడా పూర్తిగా ప్రజలకు అందలేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గం నలువైపుల నుండి ల్వకుర్తి పట్టణానికి బైక్ ర్యాలీగా వస్తున్నారని కాబట్టి రేపు ఉదయం 9 గంటలకు హైదరాబాద్ చౌరస్తా నుండి బైక్ ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు మీటింగ్ ఉంటుంది నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ బైక్ ని తీసుకొని ఈ కార్యక్రమానికి రావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా తల్లోజు ఆచారి విచ్చేస్తారని తెలిపారు.